



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఆగస్టు 29, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-


## తెలంగాణకు మోదీ ఇచ్చిన మెడికల్ కాలేజీలు సున్నా!



హైదరాబాద్: 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు మంజూరు చేసిన మెడికల్ కాలేజీలు ఎన్నో చెప్పాలి అంటే.. సున్నా' అని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.తారక రామారావు ఎద్దేవా చేస్తూ ట్వీట్ చేశారు. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం వైద్యవిద్యలో చరిత్ర లిఖించారని ఆయన పేర్కొన్నారు. 2014కు ముందు తెలంగాణలో 67 ఏళ్లలో ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు చేస్తే.. ఎనిమిదేళ్లలో కొత్తగా 16 వైద్య కళాశాలలు ఏర్పాటయ్యాయని వివరించారు. జిల్లాకు ఒకటి చొప్పున మరో 13 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. 'వనపర్తి, రామగుండం, జగిత్యాలలో వైద్య కళాశాలల నిర్మాణాలు పూర్తయ్యాయి. సూర్యాపేట, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నల్లగొండ మెడికల్ కాలేజీలు ఇప్పటికే మొదలయ్యాయి. సంగారెడ్డి, మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి కావొచ్చింది. త్వరలో కొత్తగూడెం మెడికల్ కాలేజీని ప్రారంభిస్తాం'.. అని ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు షెడ్యూల్ విడుదల



న్యూఢిల్లీ: సుదీర్ఘ చర్చల అనంతరం ఎట్టకేలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ.. పార్టీ అధ్యక్ష ఎన్నికల తేదీలను ఖరారు చేసింది. మూడు సంవత్సరాలు కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికపై చర్చోపచర్చలు జరిగాయి. అయితే చివరికి ఈ రోజు తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 22న ఏఐసీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. సెప్టెంబర్ 24 నుంచి 30వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 17న కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక జరుగుతుంది. అక్టోబర్ 19న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల కౌంటింగ్ జరగనుంది.

## శ్రీశైలంలో 7 గేట్ల ఎత్తివేత



దోమలపెంట/గద్వాల రూరల్: శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ప్రవాహం పోటెత్తింది. ఎగువనున్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 3,03,847 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఆనకట్ట వద్ద 7 గేట్లు ఒక్కొక్కటి 10 అడుగుల మేర పైకెత్తి 1,96,525 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 62,708 క్యూసెక్కుల నీటిని దిగువనున్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.



# రాజకీయ పోరాటం చేద్దాం

రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలతోపాటు ఇకపై రాజకీయ పోరాటం కూడా చేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ఉద్యమాలకు పార్లమెంటరీ పంథా తోడైతేనే విజయం సాధించగలమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఇదే వ్యూహాన్ని అనుసరించామని తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి రైతు సంఘ నిర్మాణాలను బలంగా చేయాలన్నారు.

## పోరుకు పార్లమెంటరీ పంథా తోడైతేనే విజయం

**తెలంగాణ సాధనలో ఇదే మార్గాన్ని అనుసరించాం.. జాతీయ స్థాయిలో రైతు ఐక్య సంఘటనను నిర్మిద్దాం..**

**ఢిల్లీ, హైదరాబాద్‌తోపాటు పలు రాష్ట్రాల్లో ఆఫీసులు.. దేశంలో గ్రామస్థాయి నుంచి రైతు సంఘ నిర్మాణాలు.. ఏకరీతి అజెండాతో ఒకేసారి పోరాటం ప్రారంభిద్దాం..**

**ప్రధాని మోదీకి సమాధానం చెప్పగలిగే అవ్వల్ దర్జా కిసాన్‌లను తయారుచేద్దాం..**

జాతీయ రైతు సంఘాల నేతలతో భేటీలో కేసీఆర్

హైదరాబాద్ : జాతీయ రైతు సంఘాల నేతలతో సీఎం కేసీఆర్ ఆదివారం కూడా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా బలమైన రైతు సంఘాలను ఏర్పాటు చేద్దాం. రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిద్దాం. తెలంగాణ కోసం సాగిన భావజాల వ్యాప్తిలాగా రైతుల సమస్యల పరిష్కార సాధన కోసం రైతు భావజాలాన్ని దేశంలోని అన్ని గ్రామాల్లో వ్యాప్తి చేద్దాం. ఏకరీతి అజెండాతో ఒకేసారి పోరాటం ప్రారంభిద్దాం. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలను తిప్పికొడదాం. దేశంలో రైతు మర్యాదను నిలబెట్టి, ఆత్మగౌరవం కాపాడేందుకు కలిసి పనిచేద్దాం" అని ఉద్ఘాటించారు. దీంతో దేశవ్యాప్త పోరాటానికి నాయకత్వం వహించాలని కేసీఆర్‌ను జాతీయ రైతు సంఘాల ప్రతినిధులు కోరారు. తెలంగాణ వ్యతిరేకులతో జై తెలంగాణ నినాదాన్ని అనిపించినట్లే.. రైతు వ్యతిరేకులతో జై కిసాన్ నినాదాన్ని పలికించాలని కేసీఆర్ అన్నారు. ఆ దిశగా దేశంలోని రైతు నేతలంతా ప్రతినబూనాలన్నారు. "తెలంగాణ ఉద్యమంలో అటు ఉద్యమం, ఇటు రాజకీయ పంథాను సమన్వయం చేసుకుంటూ జమిలి పోరాటాలతో ముందుకు సాగాలనే నిర్ణయం తీసుకోవడం ద్వారా గమ్యాన్ని ముద్దాడినం. శాంతియుత పంథాలో పార్లమెంటరీ పోరాటం చేశాం. ఓటు అనే ఆయుధాన్ని ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపంగా మార్చి లక్ష్యాన్ని చేరుకోగలిగాం. రాజకీయాలతో అయితదా? అని నన్ను అడిగిండ్రు. కానీ, వారి అనుమానాలను పంటాపంచలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును నిజం చేసి చూపించిన" అని కేసీఆర్ వివరించారు. రాజకీయాలంటే అయోమయం అవసరం లేదని, రాజకీయాల్లో రైతు నేతలు భాగస్వాములు కావాలని కేసీఆర్ సూచించారు. ఎక్కడ ఆందోళన అవసరమవుతుందో

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవాలి

## వచ్చేనెల 12 నుంచి పాదయాత్ర-4 : బీజేపీ నేతలతో జేపీ నడ్డా

హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులంతా మరింత కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచించారు. ఆదివారం నోవాటెల్ హోటల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బంగారు శ్రుతి, ఇతర నేతలు తనను కలుసుకున్న సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, మరింత విస్తృతంగా పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లాలని నడ్డా చెప్పారు. పాదయాత్ర, ఇతర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ నియంతృత్వ, కుటుంబ పాలనను ఎండగట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించినా హనుమకొండలో బీజేపీ బహిరంగసభను విజయవంతం చేయడంపై పార్టీ నాయకులను అభినందించారు. మరోవైపు హనుమకొండ సభలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌చార్జి సునీల్ బన్సల్ ఆదివారం ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. మళ్లీ త్వరలోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి సంస్థాగత అంశాలు, ఎన్నికల నేపథ్యంలో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన కార్యాచరణపై దృష్టి సారిస్తానని రాష్ట్ర నేతలకు ఆయన తెలిపారు. బండి సంజయ్ ప్రజాసంగ్రామయాత్ర-4 వచ్చేనెల

(మిగతా 2వ పేజీలో)




## 12 సెకన్లలో పేకమేడల్లా కూలిన నోయిడా ట్విన్ టవర్స్!

3700 కిలోల పేలుడు పదార్థాల వినియోగం

నియంత్రిత వాటర్‌ఫాల్ విధానంలో పేలుడు

పేలుడు ధాటికి ఎగిసిపడ్డ భారీ ధూళి మేఘం

భవనాలన్నింటినీ కప్పేసిన దుమ్ము




## 'కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అందమైన అబద్ధం.. అద్భుతమైన మోసం'



**విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?**

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450

# ఆత్మహత్యా సదృశం

దేనికైనా సమయం, సందర్భం ఉండాలంటారు. అవి లేకుండా ఏ పనైనా చేస్తే? పాతికేళ్ళుగా తమ దేశం నుంచి అత్యున్నత స్థాయివారెవరూ పర్యటించని తైవాన్‌కు అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ వెళతారనడం అలాంటిదే. ఆ వార్త తేనెతుట్టెను కదిలించింది. అమెరికా అధ్యక్షపదవికి తూగే హెూదాలో ఉన్న ఆమె ఆసియా దేశాల పర్యటనలో భాగంగా తైవాన్‌నూ సందర్శిస్తారనడంతో చైనాకు పుండు మీద కారం జల్లినట్టయింది.




జూలై 28న అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సంభాషిస్తూ, తైవాన్‌తో చైనా వ్యవహారంలో పరాయివారి జోక్యం సహించబోమని గట్టిగా చెప్పడం దాని పర్యవసానమే. వారాంతంలో తైవాన్ సమీపాన సాయుధ సైనిక విన్యాసాలకూ డ్రాగన్ దిగడంతో పరిస్థితి వేడెక్కింది. అమెరికా%--%చైనాల మధ్య ఉద్రిక్తతకు ఆజ్యం పోసింది. అసలే ఉక్రెయిన్‌లో యుద్ధంతో కిందా మీదా అవుతున్న ప్రపంచ దేశాలను ఉలిక్కి పడేలా చేసింది.

పసిఫిక్ మహా సముద్రంలో చైనాకు ఆగ్నేయ తీరంలో వంద మైళ్ళ దూరంలోని ఒక చిన్న ద్వీపమైనా తైవాన్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. భౌగోళికంగా అమెరికా విదేశాంగ విధానానికి కీలకమైన స్నేహపూర్వక ద్వీపాల గొలుసుకట్టు మధ్య అది నెలకొంది. తైవాన్‌ను గనక చైనా స్వాధీనం చేసుకుంటే, పశ్చిమ పసిఫిక్‌లో దాని పట్టు బిగుస్తుంది. సుదూర గువామ్, హవాయ్‌ల లోని అమెరికా సైనిక స్థావరాలకూ అది ముప్పే. చైనా మాత్రం తమకలాంటి ఉద్దేశం లేదంటోంది. 1949లో చైనాలో అంతర్యుద్ధంతో కమ్యూనిస్టు పాలన వచ్చినప్పటి నుంచి తైవాన్ ప్రత్యేకంగా ఉంటోంది.

సొంత రాజ్యాంగం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నేతలతో స్వతంత్ర దేశంగా అడుగులు వేస్తోంది. వాటికన్ కాక, ఇప్పటికి ప్రపంచంలో 13 దేశాలే తైవాన్ సార్వ భౌమాధికారాన్ని గుర్తిస్తున్నాయి. అమెరికా, భారత్ సహా పలు దేశాలు 'వన్ చైనా పాలసీ'కే కట్టు బడ్డాయి. ఇతర దేశాలేవీ ఆ ద్వీపదేశాన్ని గుర్తించకుండా ఉండేలా చైనా దౌత్యపరమైన ఒత్తిడి పెడుతూనే ఉంది. స్వపరిపాలన సాగిస్తున్నప్పటికీ తైవాన్ తమ నుంచి విడిపోయిన ప్రావిన్స్ అనీ, అది తమలో భాగమనీ మొదటి నుంచీ చైనా వైఖరి. అవసరమైతే బలప్రయోగం ద్వారానైనా సరే దాన్ని తమలో 'పునరేకీకరించే' లక్ష్యాన్ని సాధించి తీరాలనేది జిన్‌పింగ్ మాట. కానీ, అవసరమైతే బలగాలను దించి మరీ, తైవాన్‌ను తాము కాపాడడానికి సిద్ధమని బైడెన్ ఆ మధ్య అన్నారు. వాస్తవానికి తైవాన్‌పై చైనా దాడికి దిగితే సైనిక జోక్యం చేసుకోవాలా, వద్దా అనే అంశంలో అగ్రరాజ్యం అమెరికా దీర్ఘకాలంగా 'వ్యూహాత్మక సందిగ్ధత' విధానాన్నే అనుసరిస్తోంది. బైడెన్ మాటలు ఏమైనప్పటికీ, తమ వైఖరిలో మార్పు లేదని వైట్‌హౌస్ వర్గాలే తేల్చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉరుము లేని పిడుగులా అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్‌కు వెళతారనే వార్త తాజా తలనొప్పి తెచ్చిపెట్టింది. ఇంతలో ఆదివారం మొదలైన ఆమె పర్యటన షెడ్యూల్‌లో ఇప్పటికైతే సింగపూర్, మలేసియా, దక్షిణ కొరియా, జపాన్ తప్ప తైవాన్ సందర్శన ప్రస్తావన లేకపోవడం ఊరట. వర్తమాన ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, చైనాల మధ్య సంబంధాలు 2017 %--%21 మధ్య అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హయాం నుంచి శరవేగంగా క్షీణిస్తూ వచ్చాయి. ఇరు దేశాల సంబంధాలు అలా ఉన్నా, అధినేతల స్థాయిలో రెండు గంటల పైగా గత వారం సంభాషణ సాగడం ఓ సాంత్వన. వాతావరణ మార్పు లాంటి వైరుధ్యాలు లేని అంశాలపై చైనాతో మాటామంతీ జరుపుతూనే, దూకుడుకు పగ్గం వేయాలని బైడెన్ ఆలోచన. ఆంక్షలను సడలించేలా ఒప్పించి, అమెరికాకు చైనా సమస్కంధ అగ్రరాజ్యమని అంగీకరింపజేయాలనేది జిన్‌పింగ్ భావన. కానీ, ఎవరూ పట్టు సడలించడం లేదు. (నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలున్న బైడెన్ కానీ, ఈ ఏడాదిలోనే చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ 20వ మహాసభలున్న జిన్‌పింగ్ కానీ తమ వారి ముందు తగ్గేదేలే అన్నట్టుగానే ఉండాలనుకోవడంతో చిక్కొచ్చి పడుతోంది. ఈ ఏడాది చివరలో ఇద్దరు అధినేతలూ ప్రత్యక్షంగా కలసి, చర్చించుకొనే సూచనలున్నాయి. అయితే, కొన్నేళ్ళుగా ఇరుదేశాల మధ్య రగులుతున్న తైవాన్ అంశం మళ్ళీ తెర పైకి వచ్చి, ఉద్రిక్తతలు పెంచుతోంది. ఇండో%--%పసిఫిక్ ప్రాంతంలో, మరీ ముఖ్యంగా తైవాన్‌లో శాంతిభద్రతలు, ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ప్రపంచానికి అవసరం. జీ7, నాటో, ఈయూ, క్వాడ్ దాకా అన్నీ ఆ మాటే గుర్తుచేస్తున్నాయి. ఎందుకంటే, కంప్యూటర్ చిప్‌ల ప్రపంచ ఉత్పత్తిలో తైవాన్‌దే అగ్రస్థానం. ప్రపంచమంతా వాడే ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, వాచీలు, గేమ్స్ కన్సోల్స్‌లోని ఎలక్ట్రానిక్ సామగ్రికి గుండె లాంటి కంప్యూటర్ చిప్‌లన్నీ తైవాన్ తయారీయే. ప్రపంచ మార్కెట్‌లో సగానికి పైగా ఒకే ఒక్క తైవానీ సెమీకండక్టర్ కంపెనీదే అని లెక్క. కొంతకాలంగా తరచూ తైవాన్‌లో గగనతల చొరబాట్లు సాగిస్తున్న చైనా గనక ఆ దేశాన్ని చేజిక్కించుకుంటే, ప్రపంచంలోని అతి ప్రధాన పరిశ్రమల్లో ఒకటి దాని వశమైనట్టే! అందుకే, తైవాన్‌లో చీమ చిటుక్కుమన్నా ఆ ప్రభావం అంతటా కనిపిస్తుంది. నిజానికి, చైనా, అమెరికా, తైవాన్‌లు మూడూ స్థూలంగా ప్రస్తుత యథాతథ స్థితి వైపే మొగ్గుతున్నాయి. కాకపోతే, ఎవరికి వారు అవతలివాళ్ళు దాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు. అసలే కరోనాతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ అతలాకుతలమైన పరిస్థితుల్లో యథాతథ స్థితిని కొన సాగనివ్వక ఎవరు కవ్వింపు చర్యలకు దిగినా, జిన్‌పింగ్ వేరే సందర్భంలో అన్నట్టు అది నిప్పుతో చెలగాటమే! అలాంటి అవివేక చర్యలను అనుమతించడం ప్రపంచ దేశాలన్నిటికీ ఆత్మహత్యా సదృశమే!

# రాష్ట్రంలో వచ్చేది బీజేపీనే- చచ్చేది టీఆర్ఎస్సే

## బడంగ్‌పేట కార్పొరేషన్‌లో బీజేపీలో చేరిన వందలాది మంది యువకులు

## మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు



బాలాపూర్, వార్త మిర్రర్ : రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి మహేశ్వరం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు. వారికి శ్రీరాములు యాదవ్ కాషాయ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లాపూర్ దగ్గర బూర్వాన్ ఖాన్ చెరువు పరిధిలో అక్రమ నిర్మాణాల వల్ల చెరువు నీటిని తోడేసే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల మత్స్య సంపద దెబ్బతినటమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటి పోతాయని అందెల శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో కనీస వసతులు కల్పించటంలో మంత్రి సబితమ్మ విఫలమయ్యారని దుయ్యబట్టారు. 9వ డివిజన్ నాదర్ గుల్ నుంచి బడంగ్ పేట కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ కాలనీ వాసులు పార్టీలో చేరారు. 14వ డివిజన్ మల్లాపూర్ నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్రె గోపాల్, వరికుప్పల వెంకటేశ్, సిలివేరి ఈశ్వర్ ఆధ్వర్యంలో కాషాయం కండువాలు కప్పుకున్నారు. 32వ డివిజన్ లో కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్, అనితాప్రభాకర్, చిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, అనితా ప్రభాకర్, చిత్రం శ్రీనివాస్, వరికుప్పల వెంకటేశ్, నర్రె గోపాల్, సిలివేరి ఈశ్వర్, మంత్రి మహేశ్ ముదిరాజ్, ఇల్లెందుల సాయి (లడ్డూ), రవికాంత్ గౌడ్, సందీప్, నర్సింగ్ యాదవ్, అక్కంగారి శ్రీనివాస్ సహా బీజేపీ, బీజైవైఎం నాయకులు పాల్గొన్నారు.



## రాజాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని అలాగే మన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాడని అందులో భాగంగానే సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నారు అలాగే ఆసరా పెన్షన్ల పంపిణీ, నూతన గ్రామపంచాయతీ భూమి పూజ, కరెంటు ఏఈ ఆఫీస్ ప్రారంభోత్సవం మేస్త్రి భవనం భూమి పూజ, పీర్ల మసీదు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది కాబట్టి గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ బచ్చిరెడ్డి కోరారు

# వాచాలతకు మూల్యం ఎంత?



నోటికి మాట తెగులు... నీటికి పాచి తెగులు అని జన వ్యవహారం. టీవీ చర్చల్లో మాట్లాడమన్నారు కదా అని అదుపు తప్పి మాట్లాడితే, అదే ఎదురు తంతుందని ఇద్దరు బీజేపీ నేతలకు ఆదివారం తెలిసొచ్చింది. జ్ఞానవాపి మసీదు వ్యవహారంలో మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు పార్టీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మపై, పార్టీ ఢిల్లీ శాఖ మీడియా హెడ్ నవీన్ జిందాల్‌పై బీజేపీ పెద్దలు సస్పెన్షన్ వేటు వేశారు. ఖతార్, కువైట్, ఇరాన్ సహా పలు అరబ్ దేశాల నుంచి సదరు అభ్యంతర వ్యాఖ్యలకు నిరసన ఎదురవడంతో, అధికార బీజేపీ సొంతపార్టీ వాళ్ళపైనే కొరడా ఝుళిపించక తప్పని పరిస్థితి వచ్చింది. సదరు అభ్యంతరకర వ్యాఖ్యలు కాన్పూర్ లాంటి చోట్ల శుక్రవారమే హింసాకాండకు దారి తీస్తే, వ్యాఖ్యలు చేసి పదిరోజులవుతున్నా వాటిని ఖండించని అధికారపక్షపు దిలాసా ఆదివారం విదేశాల నిరసనకు కారణమైంది. మరోపక్క పశ్చిమాసియా దేశాల్లో లక్షలాది భారతీయుల ఉద్యోగాలకూ, సూపర్ మార్కెట్లలో భారతీయ ఉత్పత్తులకూ ఉద్వాసన లాంటి వార్తలు వస్తున్నాయి. విద్వేషపు వాచాలతకు ఇదీ మూల్యం! గల్ఫ్‌లోని భాగస్వామ్య దేశాలతో పెరుగుతున్న భారత సంబంధాలకు ఈ వ్యాఖ్యలు ఇబ్బంది తెచ్చాయి. భారత ఉపరాష్ట్రపతి మూడు రోజుల ఖతార్ పర్యటన వేళ మరింత ఇరుకునపెట్టాయి. గల్ఫ్‌లో 90 లక్షల మంది భారతీయులు పని చేస్తున్న సంగతి మర్చి పోతే ఎలా? మనకు అత్యధిక విదేశీ మారక ద్రవ్యం చేకూర్చే తొలి 7 దేశాల్లో 5 గల్ఫ్ దేశాలేనని విస్మరించగలమా? అందుకే, చివరకు అభ్యంతర వ్యాఖ్యలు చేసినవారు 'ప్రధాన స్రవంతిలో లేని అనధికారిక అతివాద శక్తులు' అంటూ ప్రభుత్వం పరువు కాపాడుకొనే ప్రయత్నం చేయాల్సి వచ్చింది. నిజానికి, ప్రధాని సోషల్ మీడియాలో ఫాలో అయ్యే నూపుర్ కానీ, నవీన్ కానీ బీజేపీలో భాగమే తప్ప వేరొకటి కాదని ప్రపంచానికీ తెలుసు. చివరకు, బీజేపీ ఆత్మరక్షణలో పడి, అన్ని మతాలూ తమకు సమానమేననీ, వివాదాస్పద వ్యాఖ్యల్ని సమర్థించబోమనీ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. వారిపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే, వ్యాఖ్యలు చేసి పది రోజులయ్యాక, అదీ అరబ్ ప్రపంచంతో ముడిపడిన భారత చమురు, వాణిజ్య, దౌత్య ప్రయోజనాల ఒత్తిడితో బీజేపీ ఈపాటి చర్యకు దిగిందన్నది చేదు నిజం. అధికార ప్రతినిధిపై వేటుతో బీజేపీ పిరికిగా వ్యవహరించిందంటూ కాషాయబృందంలో ఓ వర్గం విమర్శ. నిజానికి, ఎన్నికల్లో ఓ పార్టీకి మెజారిటీ ఇచ్చినంత మాత్రాన ప్రతి పనికీ, మాటకూ జనం మద్దతు ఉందనుకోవడం పొరపాటు. కేంద్రంలో వరుసగా రెండు ఎన్నికల్లో బీజేపీ గెలిచాక కాషాయ అజెండాతో స్వామి భక్తులు మైనారిటీ వ్యతిరేక వ్యాఖ్యలకూ, చర్యలకూ దిగడం పెరిగింది. తొలి రోజుల్లోనే పరిస్థితిని అదుపులో పెట్టాల్సిన పెద్దలు వ్యూహాత్మక మౌనం పాటించారు. ఇప్పుడు విషయం ప్రపంచ వేదికపైకి ఎక్కేదాకా వచ్చింది. కాలు జారినా తీసుకోవచ్చేమో కానీ, నోరు జారితే తీసుకోలేమని పాలక పక్షీయులకు పదే పదే గుర్తు చేయాల్సి రావడం దురదృష్టకరం. అయితే, ఇదే అదనుగా పాకిస్తాన్, తాలిబన్ల పాలనలోని అఫ్ఘానిస్తాన్ లాంటి దేశాలు భారత్‌కు సూక్తి ముక్తావళిని వినిపించడానికి ప్రయత్నించడం విడ్డూరం. సామాన్యుల స్వేచ్ఛకే గౌరవమివ్వని దేశాలు భారత్‌ను వేలెత్తి చూపుతూ, ఉపన్యాసాలిచ్చే పరిస్థితి తెచ్చుకోవడం మన స్వయంకృతాపరాధం. ఒక వర్గం అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినంత మాత్రాన, రెండో వర్గం హింసాకాండకు పాల్పడడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. వివాదాస్పద వ్యాఖ్యలే సాకుగా వీవీఐపీల పర్యటన వేళ గత శుక్రవారం కాన్పూర్‌లో జరిగిన మత ఘర్షణలు దురదృష్టకరం. దీని వెనుక దేశవ్యాప్తంగా నిద్రాణ రహస్య యంత్రాంగం ఉన్న 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ) లాంటి సంస్థలు ఉన్నాయట. ఇది మరింత ఆందోళనకరం. ఇలాంటివి జరగకుండా తక్షణ, కఠిన చర్యలు తీసుకోక పోతే కష్టం.

# రైతు రాజకీయం చేద్దాం

అక్కడ చేద్దామని, ఎక్కడ రాజకీయాలు అవసరమవుతాయో అక్కడ రాజకీయాలు చేద్దామని అన్నారు. రాజకీయాల్లో ఉండడం అపవిత్రం అనుకోవడం సరికాదన్నారు. రాజకీయ నిర్ణయాల ద్వారానే ప్రజా జీవితాలు ప్రభావితమవుతాయని, కేవలం ఉద్యమాలు, ఆందోళనల పేరుతో చట్టసభలకు దూరంగా ఉండి చేసిన పోరాటాలు సఫలీకృతమైన చరిత్ర దేశంలో లేదని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు చట్టసభల్లోకి ఎందుకెళ్లకూడదని ప్రశ్నించారు. "మీరంతా మీ ప్రాంతాలకు చేరుకుని, మనం తీసుకున్న నిర్ణయాలను మీ సంఘాల నేతలు, రైతులతో చర్చించండి. వారినుంచి సలహాలు తీసుకోండి. మరికొద్ది రోజుల్లో మళ్లీ సమావేశం ఏర్పాటుచేద్దాం. జాతీయస్థాయిలో ఐక్య సంఘటనను నిర్మిద్దాం. దేశ వ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరుకునేలా రైతుల ఐక్యత చాటుదాం. దేశ నలమూలల నుంచీ రైతుల డిమాండ్లను విందాం. వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, వివిధ రంగాల మేధావులు, జర్నలిస్టులను పిలిచి లోతైన చర్చలు చేద్దాం. ఆ సమావేశంలో దేశ రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని సమస్యల నుంచి కాపాడుకునేందుకు అనుసరించాల్సిన విధి విధానాలను, కార్యాచరణ బ్లూప్రింట్‌ను సిద్ధం చేసుకుందాం. రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామస్థాయిలో సమాఖ్య స్ఫూర్తితో సంఘ నిర్మాణాలు చేద్దాం. అవ్వల్ దర్జా కిసాన్‌లను తయారు చేద్దాం. ఢిల్లీ, హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ భారత దేశాలను అనుసంధానించేందుకు రైతు కార్యాలయాలను ఏర్పాటుచేసుకుందాం. ఒక రైతు కూడా దేశ ప్రధానితో దీటుగా చర్చించే విధంగా వారిని తీర్చిదిద్దుదాం" అని కేసీఆర్ అన్నారు.

# రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవాలి

12 నుంచి 10, 15 రోజుల పాటు మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కొనసాగనుంది. దీని పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒక్కో నియోజక వర్గంలో రోజు, రోజున్నర పాదయాత్ర చేసేలా కార్యక్రమా న్ని ఖరారు చేస్తున్నారు. ముగింపు సభను అబ్దుల్లాపూర్ మెట్‌లో నిర్వహించనున్నారు. ఈ బహిరంగసభకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా లేదా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా హాజరయ్యే అవకాశాలున్నాయని పార్టీ నాయకులు తెలిపారు.

# 12 సెకన్లలో పేకమేడల్లా కూలిన నోయిడా ట్విన్ టవర్స్!

కొల్లాపూర్/ హైదరాబాద్/ పంజగుట్ట: 'కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అందమైన అబద్ధం.. అద్భుతమైన మోసం. కనీస ఎత్తులు చూడకుండా ప్రొటెక్షన్ వాల్ నిర్మించారు. కాంక్రీట్‌తో కాకుండా మట్టితో నిర్మిస్తే కూలిపోదా.. రూ.లక్షన్నర కోట్ల అవినీతి జరిగింది అంటూ ఆరోపణలు చేసే బీజేపీ నాయకులు కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వంతో ఎందుకు సీబీఐ విచారణ జరిపించరు. టీఆర్ఎస్- బీజేపీ రెండూ దొందుదొందే'అని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఆమె చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేసీఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. వైఎస్సార్ హయాంలో రైతుకు ఏడాదికి రూ.30 వేల వరకు లబ్ధి చేకూరేదని, ఇప్పుడు రైతుబంధు పేరిట రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 80 వేలు భర్తీ చేసేందుకు ముందుకొచ్చిన ప్రభుత్వం, 17 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్లు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మంత్రి కేటీఆర్ అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేమంటూ ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. సోమవారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా చేయనున్నట్టు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని ఆమె ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.



## 'కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అందమైన అబద్ధం.. అద్భుతమైన మోసం'

కొల్లాపూర్/ హైదరాబాద్/ పంజగుట్ట: 'కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అందమైన అబద్ధం.. అద్భుతమైన మోసం. కనీస ఎత్తులు చూడకుండా ప్రొటెక్షన్ వాల్ నిర్మించారు. కాంక్రీట్‌తో కాకుండా మట్టితో నిర్మిస్తే కూలిపోదా.. రూ.లక్షన్నర కోట్ల అవినీతి జరిగింది అంటూ ఆరోపణలు చేసే బీజేపీ నాయకులు కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వంతో ఎందుకు సీబీఐ విచారణ జరిపించరు. టీఆర్ఎస్- బీజేపీ రెండూ దొందుదొందే'అని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఆమె చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేసీఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. వైఎస్సార్ హయాంలో రైతుకు ఏడాదికి రూ.30 వేల వరకు లబ్ధి చేకూరేదని, ఇప్పుడు రైతుబంధు పేరిట రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 80 వేలు భర్తీ చేసేందుకు ముందుకొచ్చిన ప్రభుత్వం, 17 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్లు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మంత్రి కేటీఆర్ అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేమంటూ ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. సోమవారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా చేయనున్నట్టు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని ఆమె ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

### యూత్‌వింగ్ చీఫ్ కోఆర్డినేటర్‌గా హిందుజారెడ్డి

వైఎస్సార్‌టీపీ యూత్‌వింగ్ చీఫ్ కోఆర్డినేటర్‌గా గడ్డం హిందుజారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని పార్టీ అధ్యక్షురాలు షర్మిల తనకు అందచేశారని హిందుజారెడ్డి తెలిపారు.

# వైభవంగా సామూహిక రుద్రాభిషేకలు



కోరుట్ల ఆగస్ట్ 28 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ లోని హనుమాన్ దేవాలయంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న శ్రావణమాస రుద్రాభిషేక ముగింపు మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి.ఈ సందర్భంగా ఆదివారం రోజున అర్చకులు పాలేపు రాంశర్మ , వినాయశర్మల ఆధ్వర్యంలో కలశ ఉద్వాసన ,సామూహిక రుద్రాభిషేకాలు,సామూహిక లలిత సహస్ర పారాయణం, గణపతి ,సుబ్రమణ్య స్వామి, ఆంజనేయ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివుడికి అన్న పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అల్లాడి ప్రవీణ్,తాటికొండ ఆంజనేయులు,గంపశివ కుమార్,కంటల భాస్కర్ , కొత్తరాజేశ్వర్ ,లింగఉదయ్ , అల్లాడి మహేష్ ,లింగ రామ్మోహన్ ,మనుక రవీందర్, శ్రీనివాస్ ,ఎల్మీ నర్సిం గుప్తా, సుమన్ ,మంచాల జెగన్, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
Mob : 9393929595, 9393446188

# కోరుట్ల పట్టణంలో ని 21 వ వార్డు తీవ్ర డ్రైనేజీ సమస్య తో ఇళ్లలోకి మురికి నీరు





కోరుట్ల ఆగస్ట్ 28 వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ని 21వ వార్డు పరిధిలో డ్రైనేజీ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్య తీవ్రంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోయారు.అనంతరం స్థానిక ప్రజలు మాట్లాడుతూ డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ఇళ్లలోకి మురికి నీరు చేరుతుంది.ఆ డ్రైనేజీ నీళ్లను ప్రతి రోజు బయటకు ఎత్తి పోయడం జరుగుతుంది.సరైన రోడ్డు మార్గం లేదు మా స్థానిక కౌన్సిలర్ చాలా సమస్యల పైన పోరాడుతున్నాడు కానీ వారికి అధికారుల నుంచి సరైన మద్దతు లేఖ ఇప్పటి వరకు మా వార్డు సందర్శన కోసం మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే కలెక్టర్ కూడా వచ్చి సందర్శించి పోయారు కానీ ఎలాంటి సమస్య పరిష్కారం కాలేదు కానీ ఇంకా సమస్యలు పేరుకుపోతున్నాయి.అలాగే వీధి చివర ఉన్న రోడ్డు ని కబ్జా చేసి ఇల్లు నిర్మించే ప్రయత్నం చేయగా డ్రైనేజీ వ్యవస్థ ఆగిపోవడం వల్ల ఈ కాలనీలో ఉన్న ప్రజలందరికీ డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. నూతనంగా మంజూరు అయినా డ్రైనేజీ ని వెంటనే నిర్మించి మాకు శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.



## హనుమంతునికి ప్రత్యేక పూజలు బిజెపి కార్యకర్తలు

చిట్యాల వార్త మిర్రర్: రాష్ట్రంలో జరుగుతున్న హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. పైగా పోలీసులే ముస్లింలను ఉసిగొల్పి హిందువుల పైకి రెచ్చగొడుతున్నారు. ప్రశాంతమైన భాగ్యనగరాన్ని అల్లర్లతో అట్టుడికించే కుట్ర సాగుతోంది. రాజా సింగ్ పై పెట్టిన పి డి యాక్ట్ కేసులు ఎత్తివేయాలని అతను తొందరగా జైల్ నుండి తిరిగి రావాలని ప్రార్థిస్తూ ఉరుమడ్ల బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఉన్న హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే మన హిందూ సమాజం ఇప్పుడైనా నిద్ర మేలుకొని ఈ సంఘవిద్రోహశక్తులను తిప్పుకొట్టాలని కోరుతూ దీనికి ప్రతి ఒక్క హిందూ కి శక్తి ఇవ్వాలని హనుమాన్ ని ప్రార్థిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, ఉరుమడ్ల గ్రామ బూత్ అధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి, కార్యదర్శి సాగర్ల వెంకటేష్ ,యువ నాయకులు రావుల దినేష్ ,చింతకాయల రాము ,పల్లపు రామకృష్ణ ,వడ్డేపల్లి సాయి , అనంతుల మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు



## కోరుట్ల కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల ఆగస్ట్ 28 వార్త మిర్రర్ : కోరుట్ల కెమెరా క్లబ్ 2022-24 నూతన కార్యవర్గం ఎన్నికలను స్థానిక జి.ఎస్ గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా శికారి దత్తాద్రి , ప్రధాన కార్యదర్శిగా అంగరి వంశీకృష్ణ ,కోశాధికారిగా కటుకం శివకుమార్ గెలుపొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి పాటుపడుతూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ,ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్ ,వీడియో గ్రాఫర్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ,జిల్లా ,రాష్ట్రస్థాయి సంఘాల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కెమెరా క్లబ్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎక్కల్ దేవి శేఖర్ , రుద్ర నాగరాజు , తాటికొండ ప్రహ్లాద , అల్లే ఆనంద్ , కొక్కుల మురళి , ఆడెపు శ్యామ్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు





## పద్మశాలి సంఘం మండల కార్యవర్గ సమావేశం

మెట్ పల్లి ఆగస్ట్ 28 వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,మెట్ పల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారామ్ అధ్యక్షతన మెట్ పల్లి మార్కండేయ మందిరంలో పద్మశాలి సంఘ మండల కార్యవర్గ సమావేశం జరిగి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా సాంబారి ప్రభాకర్,గుంటుకవిష్ణు,ఎంపీడీఓ ఇంచార్జి కమిషనర్ గంగుల సంతోష్,జిల్లా వెంకటేశ్వర్లు, సంకు ఆనంద్,గాజంగి రాజమల్లయ్య,మానాల రాజారామ్,23 గ్రామాల పద్మశాలి కుల భాంధవులు ఆధ్వర్యంలో పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు గురుడు తిరుపతి ప్రధానకార్యదర్శి భోగ గంగాధర్ ఉపాధ్యక్షులు గాజంగి రామస్వామి,బాస నరేందర్,అల్లె రామస్వామి ఇతర కార్యవర్గం నూతనంగా ఎన్నికైన పద్మశాలి మండల కమిటీకి అభినందనలు తెలిపారు





## తెలంగాణని కెసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి చేయాలి. కేంద్ర మంత్రి దేవ్ సింహ చావన్

యాదాద్రి వార్త మిర్రర్. భువనగిరి : భారతీయ జనతాపార్టీ భువనగిరి పార్లమెంట్ సమావేశం లో మాట్లాడుతున్న దేవుసింహ్ చౌహన్ కేంద్ర మంత్రివర్యులు రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కమలం జెండా ఎగురవేస్తామని బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు యాదాద్రి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు

## కోరుట్ల లో నూతనంగా ఈద్గా కమిటీ ఎన్నిక



కోరుట్ల ఆగస్ట్ 28 వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఈద్గా కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి ఇందులో అధ్యక్షునిగా ముగ్గురు పోటీ చేయగా మొహమ్మద్ అస్రార్ కి 70 ఓట్లు సాధించారు సాజిద్ 16 ఓట్లు సాధించారు మహమ్మద్ నైన్ మూడు ఓట్లు సాధించారు ఈ విధంగా అస్రారు 54 ఓట్లతో ఆదిక్యంతో గెలుపొందినట్లు ఉపాధ్యక్షునిగా ఇద్దరు పోటీ చేయగా ముజఫర్ అలీ సజ్జు 65 ఓట్లు పొందారు మొహమ్మద్ సలావుద్దీన్ 19 ఓట్లు పొంది నారు ఈ విధంగా ముజఫర్ అలీ సజ్జును ఉపాధ్యక్షుడిగా నియమించుతూ ఎన్నికల అధికారి రిటైర్డ్ ఎంఆర్ఓ అబ్దుల్లా అజీజ్ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నయీమ్, పత్రాలను అందించారు కోరుట్ల కు సంబంధించిన 33 మస్జీద్ ల సభ్యులు మసీదుకు మూడు చొప్పున ఓట్లు వేసి ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షుడు ఎన్నుకున్నారు ఎలక్షన్ అధికారులు తెలయజేశారు.



## జిల్లా లో ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ పరీక్ష.

### పరీక్ష కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 28 వార్త మిర్రర్: జిల్లా కేంద్రంలో ఈ రోజు నిర్వహించిన కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా నిర్వహింబడినట్లుగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ తెలిపారు.రాష్ట్ర పోలీస్ నియామక బోర్డ్ ద్వారా కానిస్టేబుల్స్ ఉద్యోగాల నియామాకాల్లో భాగంగా ఆదివారం జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు నిర్వహించిన ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 8703 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా,ఇందులో 7949 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరకాగా 754 మంది అభ్యర్థులు గైహాజర్ అయినారు. సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు నగరానికి వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సరయిన సమయంలో.చేరుకోనేందుకుగాను జిల్లా పోలీసుల అధ్వర్యంలో అన్ని ఏర్పట్లను ఏర్పాటుచేయడం జరిగింది.ఈ వ్రాత పరీక్ష సందర్భంగా జిల్లా ఎస్పీ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న సరళితో పాటు పరీక్షా కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## సంక్షేమంలో దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ

### ఎమ్మెల్యే డా.సంజయ్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 28 వార్త మిర్రర్: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ 6,7,8,9 వార్డుల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన 191 ఆసరా పెన్షన్ కార్డ్ లను జగిత్యాల పట్టణ వికెబి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు అందజేసి అనంతరం వార్డులకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు,13 మంది ఆడబిడ్డలకు 13 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కమిషనర్ స్వరూప రాణి,జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్,స్థానిక కౌన్సిలర్ లు కోలగాని ప్రేమలత సత్యం,రేణుక మొగిలి,మళ్లవ్వ తిరుమలయ్య,శ్రీలత రామ్మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్,రామాలయం ఛైర్మెన్ నరేష్,నాయకులు సమిండ్లశ్రీనివాస్,జేడి,అరుముల్ల పవన్,లచ్చున్న,నీలి ప్రతాప్,మాజీ కౌన్సిలర్ భూమా గౌడ్,ఆవారి గంగాధర్, కార్మిక విభాగం శెట్టి శ్రీనివాస్,కూతురు శేకర్,రాష్ట్ర కౌన్సిలర్ ఫోరం ఉప అధ్యక్షులు బోడ్ల జగదీష్,కౌన్సిలర్ లు కుసరి అనిల్,అవారి శివ కేసరి బాబు,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,కోరే గంగ మల్లు,చుక్క నవీన్,తోట మల్లికార్జున్,కో ఆప్షన్ లు శ్రీనివాస్,వజ్రమ్మ అంజాగౌడ్, అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









## ముఖ్య అనుచరులతో సర్పంచ్ శ్రీహరి సమావేశం

**నారాయణపూర్,వార్త మిర్రర్: మునుగోడు ఉపఎన్నిక భాగంగా నారాయణపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీహరి తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చ జరిపారు అనుచరుల సలహాలు తీసుకున్నారు.**

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల 1988-89 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని సామలక్ష్మీ పాపిరెడ్డి గార్డెన్స్ లో ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విడిపోతే తెలుస్తుంది మనిషి విలువ గడిస్తే తెలుస్తుంది కాలం విలువ .స్నేహం చేస్తే తెలుస్తుంది స్నేహితుల విలువ అంటూ ట్యాగ్ లైన్స్ తో సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు గట్టు యాదయ్య, పిచ్చయ్య, నరసింహ చారి లను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి దశరథ రెడ్డి, గంజి వెంకటేశం, పొత్కనూరి మధుసూధన్, చిరుమర్తి యాదయ్య, పల్లె వెంకన్న గౌడ్, జడల మల్లయ్య, కేమ రామకృష్ణ, గంటెపాక స్వామి, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బొప్పని యాదయ్య, లక్ష్మీనారాయణ, రమాకాంత్, వరలక్ష్మి, అరుణ, శోభ పాల్గొన్నారు.





## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ విజేతను అభినందించిన శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్

భువనగిరి, వార్త మిర్రర్: సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఈనెల 26 ,27 తేదీలలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి పోటీలలో భువనగిరి పట్టణానికి చెందిన గోనూరు శ్రీనివాస్ (ఎక్సైజ్ డిప్ట్ హెడ్ కానిస్టేబుల్ ) డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ బోనగిరి అధ్యక్షులు చింతల కృష్ణయ్య మాట్లాడుతూ గోనూర్ శ్రీనివాస్ గతలో సివిల్ సర్వీస్ పాల్గొనడం జరిగినది అతను అనేక విజయాలు సాధించడం జరిగిందని కొనియాడడం జరిగినది. ఈ సివిల్ సర్వీస్ పోటీలలో విజయం సాధించి రాష్ట్రానికి దేశానికి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొలుపుల అమరేందర్,ప్రధాన కార్యదర్శి పాండురంగం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యూసుఫ్ శంకర్, అసోసియేషన్ సభ్యులు అనిల్ కుమార్, ఐలయ్య కుమార్, సచిన్ అభినందించడం జరిగినది.



## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం:

(వార్త మిర్రర్ )తలకొండపల్లి: తలకొండపల్లి రాంపూర్ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 63 ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి అంజయ్య ఇంటి కి స్లాబ్ వేయించడం జరిగింది. అంజయ్య కుటుంబ సభ్యులు ఉప్పల ట్రస్ట్ అధినేత వెంకటేష్ అన్న గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎన్నో మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ యాదయ్య మనోహర్ దాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు



## సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి రాశి బోనం ప్రత్యేక పూజా కార్యక్రమలు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠం మహేశ్వర స్వామిదేవస్థానంలోసురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి కి గౌడ బిడ్డ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, శ్రీధర్, మల్లయ్య ,రాములు, బాలరాజు, జానయ్య, సత్యనారాయణ ,శ్రీను ,మల్లేష్ వెంకటేశం ,సురేష్ ,శ్రీకాంత్ యాదయ్య .తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ జిల్లా కోసం ముఖ్యమంత్రికి నివేదిస్తా

### ఎమ్మెల్యే నోముల భగత్

మిర్యాలగూడ వార్తమిర్రర్: మిర్యాలగూడ జిల్లా కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి లేక ఇస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో త్రిపురారం మండలంలోని బాబుసాయిపేటలో ఎమ్మెల్యే భగత్ కు వినతి పత్రం సమర్పించారు. మిర్యాలగూడ,నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన జిల్లా ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఏర్పాటుకు దేవరకొండ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు కూడా సహకరిస్తే బాగుంటుందని అన్నారు. అయినప్పటికీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తానని జిల్లా ఏర్పాటు కోసం తన వంతు ప్రయత్నాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఏర్పాటు సమస్యను ముఖ్యమంత్రికి నివేదించి జిల్లా సాధన కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూతల నరేందర్, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, అనంతరెడ్డి బాబు సాయి పేట సర్పంచ్ శ్రవణ్ కుమార్, కొనకంచి సత్యనారాయణ, జిల్లా సాధన సమితి నాయకులు మాలోతు దశరథ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు కోటయ్య వెంకయ్య యాదవ్ శ్రీనివాస్ సాధన సమితి నాయకులు రిషికేశ్వర్ రాజు బంటు వెంకటేశ్వర్లు చేగొండి మురళి యాదవ్ జయరాజు ఫారుక్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల పంపిణి



మిర్యాలగూడ వార్తమిర్రర్: మిర్యాలగూడ నియోజిక వర్గంలోని దామరచర్ల మండల కేంద్రం లక్ష్మా రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం దామరచర్ల మండల వ్యాప్తంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఆసరా పథకం కింద 1340 మందికి మంజురైన పెన్షన్ కార్డులను గౌరవ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు గారు లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన 8 సంవత్సరాల కాలములో ముఖ్యమంత్రి కెసిఆర్ గారు అనేక సంక్షేమ పతకాలు ప్రవేసపెత్తారని తెలిపారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికిప్ పెన్షన్ లను ఇస్తున్నామని ఎవరికైనా సాంకేతిక కారణాలచే రాకపోతే అవి కూడా ఇప్పిస్తానని, తెలంగాణా రాష్ట్ర రాక మునుపు కేవలం 200 రూపాయలు మాత్రమే ఇచ్చే వారని కాని గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నేతృత్వంలో ఇప్పుడు 2016 రూపాయలు ఇస్తున్నామని.. కాబట్టి రానున్న కాలములో మరిన్ని సంక్షేమ పథకాలు రావాలనే కెసిఆర్ గారికి అండగా నిలవాలని తెలిపారు. కార్యక్రమములో DCMS వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి,%MPP% ధీరావత్ నందిని రవితేజ, %ZPTC% అంగోతు లలిత హాతిరాం నాయక్, రైతు బంధు జిల్లా కమిటి మెంబర్ వీరకోటి రెడ్డి, మాజీ %AMC% వైస్ చైర్మన్ మేగ్యా నాయక్, వైస్ %MPP% కటికం సైదులు రెడ్డి, మండల పార్టి ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, యూసఫ్ ,పడిగేపాటి పెద్ద కోటి రెడ్డి, సర్పంచ్ లు, MPTC లు, MDO కృష్ణ మూర్తి పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీ నిలుపుకున్న కార్పొరేటర్

**సొంత నిధులతో షెడ్ నిర్మించి ఇచ్చిన అనిల్ యాదవ్**

**అనిల్ యాదవ్ ను సన్మానించిన తిరుమల నగర్ యూత్ సభ్యులు**

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ వార్డు డివిజన్ లోని తిరుమల నగర్ కాలనీ యూత్ సభ్యులకు 2020 మున్సిపల్ ఎన్నికలలో కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చిన వాగ్దానం మేరకు తిరుమల నగర్ కాలని శ్రీ గణేశ్ ఉత్సవాల వేదిక ను రూ : 63000 రూ.ల తన స్వంత ఖర్చులతో షేడ్ నిర్మించి ఇచ్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ అనిల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం వేదిక ను కట్టించి ఇచ్చిన కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ను యూత్ సభ్యులు సన్మానించి , అభినందించారు . ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షులు రాంలాల్ నాయక్ , యూత్ ఇంచార్జీ కాశినాథ్ , ప్రధాన కార్యదర్శి రమణరాజు , కోశాధికారి సోమేశ్వరరావు , శివకూమార్ , నర్సింగ్ రావు , హరిహర క్షేత్రం కమిటీ సభ్యులు శ్యాంరాజ్ , యుత్ కన్వినర్ ఫణి , మరియు కాలని వాసులు యుత్ సభ్యులు పాల్గొన్నారు .



## మహిళల కోసం మహిళా కాంగ్రెస్ హెల్ప్ సెంటర్

మిర్యాలగూడ వార్త మిత్రం:ఆలిండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత ఆరోగ్య, న్యాయ సలహాల కోసం ఫ్రీ హెల్ప్ లైన్ పప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి తెలియజేశారు.మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సపోర్ట్ టీం ఫర రిలీఫ్ ఎమెర్జెన్సీ అండ్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు మహిళల ఆరోగ్యానికి సంబంధిచిన సమస్యలపై మహిళా డాక్టర్ న్యాయ సమస్యలపై లలాయర్లు సలహాలను తెలియ జేస్తారని తెలియజేసారు.న్యాయ ఆరోగ్య సమస్యల కోసం 1800-203-0589 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలనీ అన్నారు.డాక్టర్ లాయర్లు అందుబాటులో ఉండి నిరంతరం కావలసిన సహకారం అందిస్తారని అన్నారు.ఈ సమావేశంలో నాయకురాలు పందిరి అనిత ,స్వరాజ్యలక్ష్మి, పద్మ, ప్రరమేశ్వరి , కార్యదర్శి యాదమ్మ తదితరులు పాలుగోనార్.



## మట్టి విగ్రహాలను పూజిద్దాం. ! పర్యావరణాన్ని కాపాడుదాం. !

యాదాద్రి వార్త మిర్రర్: పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత యువత పైనే ఉంది పర్యావరణం పై ప్రతి గ్రామంలో యువజన సంఘాలతో మాట్లాడి అవగాహన సదస్సులు నిర్వహించి మట్టి వినాయకులపైనే పూజించే విధంగా దృష్టి పెట్టాలి. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉంది ప్రస్తుత కరోనా కష్టకాలంలో వ్యక్తిగత' 'సామాజిక నియమాలను పాటిస్తూ సంఘ శ్రేయస్సుకై' మన భాధ్యతను నిర్వర్తిద్దాం మనవంతుగా .., గంగాధరుణ్ణి స్మరిస్తూ ...'



## పేదలకు సేవనే రెడీ టు సర్వ్ ఫౌండేషన్ లక్ష్యం

**ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్‌లి**

ఎల్బీనగర్, వార్త మిర్రర్ తలసేమియా, క్యాన్సర్, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునేందుకు గత పదేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్ అన్నారు. రెడీ టు సర్వ్ ఫౌండేషన్, అన్నపూర్ణ నిత్యాన్నదాన ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఆదివారం రోగులకు, రోగుల బంధువులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పెద్ది శంకర్ గౌడ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్న రోగులకు, వారి బంధువులకు నిత్యాన్నదానం చేయాలని సంకల్పించి, నిత్య అన్నదానానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పేదలకు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన వివరించారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆపన్న హస్తం అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన హామీనిచ్చారు. వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సుమారు 200 మందికి అన్నదానం చేసినట్టు ఆయన వివరించారు. సత్యశ్రీ గురు పీఠాధిశులు డాక్టర్ భరత్ గురూజీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ నిత్యాన్నదాన ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ విజయలక్ష్మి, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులు బాతరాజు రవికుమార్, సాయినాథన్, కొండలరావు, అధిక సంఖ్యలో రోగులు, వారి బంధువులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రైతుబంధు ధనవంతుల పథకం. పేద రైతులది కాదు. నాటి మల్లేష్ గౌడ్. బిజెపి నాయకులు.



యాదాద్రి వార్త మిర్రర్. తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకం వల్ల పేద రైతులకు ఒరిగింది ఏమీ లేదని ఇది ధనవంతుల పథకం అని అన్నారు రైతులకు రుణమాఫీ చేయలేక తెలంగాణ రైతుల మెప్పు పొందలేక పంటకు కావలసిన ఎరువులు అందజేస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాలైనా చేయలేకపోయాడని అన్నారు రైతే రాజు అంటూ ప్రసంగాలు ఇస్తూ రైతుబంధు పేరుతో ధనవంతులను బతికిస్తున్నాడని అన్నారు 26 ఇతర రాష్ట్రాల రైతులని తెలంగాణకు తీసుకువచ్చి భోజనాలు పెట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు గొప్పగా ఉన్నాయని ప్రకటనలు ప్రచారాల కోసమే అని తెలంగాణ రాష్ట్ర రైతులకు ఒరిగేది ఏమీ లేదు అని అన్నారు. నాటి మల్లేష్ గౌడ్ బిజెపి నాయకులు



## చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్

మునుగోడు. వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన మేడం కిషన్ మాధవి దంపతుల కుమారుల దోతీ ఫంక్షన్ జిల్లా కేంద్రములో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో ఎండీ మాజిద్, మాధగొని నరేందర్ గౌడ్,మునగాల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ తో నే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

నెరళపల్లి గ్రామ కాంగ్రెస్, బీజేపీ నాయకులు టిఆర్ఎస్ లో చేరిక.

వార్త మిర్రర్ జడ్చర్ల: టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరేందుకు పలువురు నాయకులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బాలానగర్ మండలం నెరళపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ మరియు %దీజీవీ% నాయకులు శ్రీశైలం తో పాటు 50 మంది కాంగ్రెస్, బీజేపీ యూత్ నాయకులు స్థానిక టిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని, పనిచేసే ప్రభుత్వనికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తంగడపల్లి నా సొంత గ్రామం చలమల్ల కృష్ణరెడ్డి

### ఆర్థిక సహాయాలు అందించిన చలమల్ల క్రిష్ణారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధి తంగడపల్లి లో ఆది వారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునుగోడు నియోజక వర్గ టికెట్ ఆశవాహి చలమల్ల కృష్ణా రెడ్డి పర్యటించి ఇటీవల కాలంలో మరణించిన బియ్య లింగస్వామి కుటుంబానికి 15వేల రూపాయలు,బండి స్కైలాబ్ కుటుంబానికి 5వేల రూపాయలు, ఊదరి రేణుక తండ్రి మల్లయ్య కి 5వేల రూపాయలు,ప్రమాదానికి గురై కాలు గాయంతో బాధపడుతున్న ఊదరి రామచంద్రం కు 5వేల రూపాయలు,అనారోగ్యం తో ఇంటికే పరిమితం అయిన సొప్పరి బుచ్చయ్య కు 10వేల రూపాయల ఆర్థిక సహాయం ను అందించడం జరిగినది,అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఏ ఆపదలో ఉన్న వారిని ఆదు కోవడానికి ఎల్ల వేళల అందుబాటులో ఉంటానని మా అమ్మమ్మ ఊరు తంగడపల్లీ గ్రామమేనని నేను కూడా ఈ గ్రామం వాసినేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊదరి శ్యామ్,ముస్కు శ్యాంసుందర్ రెడ్డి,బడేటి సత్యనారాయణ, కేతరాజు అచ్చయ్య,గోప నారాయణ,ఎడ్ల లింగస్వామి,చీకూరి యాదయ్య,ఊదరి సురేష్,దేశగొని మల్లేశ్,గట్టు వెంకటేష్,మారగోని సత్తయ్య తదితరుల పాల్గొన్నారు.



## మునుగోడులో బిజెపికి మూడో స్థానం ఖాయం

### గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగురుతుంది. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టేలా ఇప్పటికే అభిప్రాయానికి వచ్చారు. పోగొట్టుకున్న చోటే ఫలితాన్ని రాబడతామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్స్ లో టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మునుగోడులో ఫ్లోరోసిస్ ను పోగొట్టిన ఘనత కేసీఆర్ దే అన్నారు. 24 గంటల విద్యుత్ తోటి మునుగోడు ప్రాంతమంతా పచ్చదనంగా కనబడుతుందని అన్నారు. మిషన్ భగీరథ వల్ల భూగర్భ జలాలు పెరుగుతున్నాయని గ్రామాలలో రైతుల భూములు పచ్చగా మరి రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తున్నాయన్నారు. ఇప్పటివరకు 40, వేలకు పైగా పెన్షన్లు ఇవ్వడం వలన 60 శాతం ప్రజలకు లబ్ధి కలిగిందని అన్నారు. కెసిఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాల వల్ల అన్ని కుటుంబాలు ఆర్థికంగా బలపడుతున్నాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి త్వరలోనే ప్రకటిస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు, నాయకులు కప్పల శ్రీనివాస్, చెన్న గోని అంజయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, బొడిగె ఆనంద్, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, నారెడ్డి అభినందన్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, పల్లె లింగస్వామి, సామ భూపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపుకైనా వడ్డెరుల ఓట్లే కీలకం

**శివరాత్రి అయిలమల్లు**

**నియోజకవర్గంలో 18 వేల 753 పైచిలుకు వడ్డెర కులస్తుల ఓట్లు ఉన్నాయి**

**త్వరలో 7 మండల కమిటీలు ప్రకటించి సెప్టెంబర్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం**

**ప్రతి మండలంలో వడ్డెర సంఘానికి కమిటీ హాల్ నిర్మిస్తే. వారికి పూర్తి సహకారం అందిస్తాం**



చౌటుప్పల్, వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గంలో 18 వేల 753పైచిలుకు వడ్డెర కులస్తుల ఓట్లు ఉన్నాయని కొంతమంది ఓర్వలేక కొన్ని దినపత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలలో మునుగోడు నియోజకవర్గంలో తక్కువగా వడ్డెర కులస్తులు ఉన్నారని వ్రాయించి వడ్డెర కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు అన్నారు. ఆదివారం తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బోదాసు వెంకటేష్ ఆధ్వర్యంలో. చౌటుప్పల్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో సంఘం మండల అధ్యక్షులు బోదాసు నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ వడ్డెర సంఘం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, మాట్లాడుతూ. సెప్టెంబర్ లో 10 వేల మంది మా వడ్డెర కులస్తులతో తెలంగాణ వడ్డెర సంగం ఆధ్వర్యంలో మునుగోడు లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఉన్న 7మండలాలో మండల కమిటీలు త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ప్రతి మండలంలో వడ్డెర సంఘానికి కమిటీ హాల్ ను. నిర్మించడానికి ఏ పార్టీ అయినా సహకరిస్తే వారికి మా వడ్డెర కుల సంఘం తరపున మద్దతిస్తామని తెలియజేశారు. రాబోయే మునుగోడు నియోజకవర్గం లో మా వడ్డెర కులస్తుల ఓట్లే గెలుపును నిర్ణయిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతుల్లో ఉన్న వడ్డెర కులాన్ని పాలకులు మరిచారని ఇతర కుల సంఘాలకు సబ్సిడీలు ఇచ్చినట్లుగా వడ్డెర కులనికి సబ్సిడీలు అందించాలని. ప్రతి గ్రామంలో వడ్డెర సంఘ భవనాన్ని నిర్మించాలని. 50 సంవత్సరాలు నిండిన మా వడ్డెర సోదరులకు పెన్షన్లు ఇవ్వాలని. వడ్డెర కుల సంఘానికి లోన్లు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట హరికృష్ణ, పల్లపు అశోక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముద్దంగుల చెన్నయ్య, రాష్ట్ర కోశాధికారి పల్లపు నారాయణ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొంత సుధాకర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వరికుప్పల ముత్యాలు, జిల్లా మహిళా జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంజ స్వరూప, కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడదల శ్రీను, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీను, నియోజకవర్గ అధ్యక్షులు బొంత రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గొలుసుల కొండయ్య, మున్సిపల్ అధ్యక్షులు కుంచపు శ్రీనివాస్, నారాయణపురం మండల అధ్యక్షులు వరి కుప్పల శ్రీను, నాయకులు గండికోట రామరాజు, ఉప్పు తోట ముత్తయ్య, పల్లపు కృష్ణ, వరికుప్పల తోనేశ్వర్, ఇద్దయ్య, అధిక సంఖ్యలో వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.



## మునుగోడులో వీఆర్ఏల పే స్కేల్ జాతర

**బోనాలు బతుకమ్మలతో భారీ ర్యాలీ**

**ఉమ్మడి జిల్లా వీఆర్ఏల హాజరు**

మునుగోడు.వార్త మిర్రర్ : తమ సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా వీఆర్ఏలు ఆదివారం మండల కేంద్రంలో కదంతొక్కారు ఉప ఎన్నికలు జరగనున్న వేళ తమ గోడు ప్రభుత్వం దృష్టికి వెళ్లాలని వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు చండూర్ రోడ్డు లోని ఎస్ ఎస్ ఆర్ పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా ద్వారా మండల కేంద్రంలోని పలు వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బోనాలు బతుకమ్మ లు విచిత్ర వేషధారణలతో తమ నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా వీఆర్ఏల జేఏసీ చైర్మన్ నార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పే స్కేల్ జీవోను వెంటనే అమలు పరిచి అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వడంతోపాటు 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ తొమ్మిది 2020 లో ఇచ్చిన హామీని అమలు పరచాలని గత నెల రోజులకు పైగా నిరవధిక దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు రెవెన్యూ వ్యవస్థలో అత్యంత కీలకమైన వీఆర్ఏల పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు తగదన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటె కంపు శ్రీనివాస్ కన్వీనర్ కోరే యాదగిరి గౌరవ అతిథులు నాగర్ కర్నూల్ జిల్లా జేఏసీ చైర్మన్ ఆర్ విజయ్ వికారాబాద్ చైర్మన్ సత్యనారాయణ యాదాద్రి చైర్మన్ దాసరి వీరన్న రాష్ట్ర కో కన్వీనర్ లక్ష్మీ మ ల్ల నరసింహారావు నల్లగొండ జిల్లా కో కన్వీనర్ లు వడ్డేపల్లి నరసింహ ఎస్కే రెహమాన్ లతీఫ్ మునుగోడు మండల అధ్యక్షులు చింతపల్లి మల్లయ్య ఉపాధ్యక్షుడు ఒగ్గు యాదయ్య కోశాధికారి పోగుల లింగస్వామి ధన సూర్య మొగుదాల నరసింహ అలివేలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర 3 వ మహాసభల ను జయప్రదం చేయండి



మునుగోడు.వార్త మిర్రర్ : సెప్టెంబర్ 4 నుండి 7 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 3 వ, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కమిటీ పిలుపునిచ్చింది ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ ఆఫీసులో మహాసభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం బొలుగురి నరసింహ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారని ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న నిత్యవసర వస్తువులపై ధరలు తగ్గించాలని కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయాలని అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు శంకర్ మునుగోడు పట్టణ కార్యదర్శి కురుమర్తి ముత్తయ్య ఎండి జానీ మియా అందుగుల నరేష్ బాయ్ జిల్లా లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

**మర్రిగూడ మండల ఎంపీపీ మోహన్ రెడ్డి**



వార్త మిర్రర్: మర్రిగూడ: రానున్న ఉప ఎన్నికల్లో టి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని మర్రి గూడ మండలం ఎం.పీ.పి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎం.పీ.పి మోహన్ రెడ్డి,మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన టి.ఆర్.ఎస్ పార్టీ కి యరగండ్ల పల్లి గ్రామంలో అధిక మెజార్టీ వస్తుదన్నారు. 2018 ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి మాయమాటలు చెప్పి గెలిచి నమ్మక ద్రోహం చేశాడన్నారు. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో రైతుల ఇబ్బందుల ను గుర్తించి రైతు బంధం ,అనుకోకుండా రైతు లు మరణిస్తే రైతు భీమా కింద రూ.5000 లక్షలు అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే గా గెలిచి న రాజగోపాల్ రెడ్డి డబ్బుల రాజకీయం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కి అందరం కలిసి గెలుపుకు కృషి చేయాలన్నారు. మండల అధ్యక్షుడు శంకర్ ,బలంనర్సింహ్మా.జిల్లా దళిత బంధు సభ్యులు లపంగి నర్సింహ్మా.మండల కార్యదర్శి ఐతగోని వెంకటయ్య, వార్డు సభ్యులు అందుగుల శ్రీనివాస్, ముక్కం దర్శన్ గౌడ్, నాయకులు కుకూడపు యాదయ్య, రాం దాస్ రాములు,వనపర్తి నర్సింహ్మా,వి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్ములనే ఆసరా ఫౌండేషన్ లక్ష్యం.: ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: పేదరిక నిర్ములనే ఆసరా ఫౌండేషన్ లక్ష్యం అని ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ అన్నారు.ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ లో జరిగిన మెగా హెల్త్ క్యాంప్ ను ఆయన ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న నిరుపేదల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించమన్నారు.ఈ హెల్త్ క్యాంప్ లో కంటి పరీక్షలు , ఈ సి జి , షుగర్ , బీపీ లాంటి పరీక్షలు చేసి ఉచితంగా వైద్యం ,మందులు అందిస్తున్నమన్నారు.దాదాపు 700 మందికి పైగా వైద్య శిబిరంలో ఉచిత సేవలు వినియోగించుకున్నారన్నరు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడం రోజా మాట్లాడుతూ ఆసరా ఫౌండేషన్ నిరుపేదల కోసం చేస్తున్న సేవలను కొనియాడారు.నూతన మండలం లో వైద్య శిబిరం ని నిర్వహించడం చాలా సంతోషాదాయకం అన్నారు.భవిష్యత్ లో ఇంకా మరిన్ని కార్యక్రమలు చెప్పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి కన్వీనర్ ఈడం కైలాసం , మాజీ సర్పంచ్ లు నామని జగన్నాధం , పోరెడ్డి ముత్తిరెడ్డి , భీమగాని మల్లేశం , కర్నాటి శ్రీనివాస్ , బీపీఎల్ గౌడ్ , ఫౌండేషన్ సభ్యులు ఖమ్మం రాజశేఖర్ , చేరుపల్లి రమేష్ , అబ్బాస్ , నవీన్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ 1 అభ్యర్థులకు మెటీరియల్ పంపిణీ

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 28 వార్త మిర్రర్ జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ ప్రాంతంలో గల జమాతే ఇస్లామిక్ హింద్ కార్యాలయంలో ఆదివారం హుమన్ వెల్ఫేర్ ఫౌండేషన్, జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో గ్రూపు 1 కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమయ్యే మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. జగిత్యాలకు చెందిన 35 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందజేసినట్లు జమాతే ఇస్లామిక్ హింద్ నాయకులు తెలిపారు.ఉర్దూ విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం ఇలాంటి మెటీరియల్ రూపొందించడం అభినందనీయం అన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038